17-03-2024 ప్రాత:మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్ దాదా" రివైజ్ 12-12-98 మధువనం

"నాది-నాది అన్న దేహ-అభిమానాన్ని వదిలి బ్రహ్మాబాబా అడుగులలో అడుగులు వెయ్యండి"

ఈ రోజు బాప్ దాదా తమ నలువైపులా ఉన్న శ్రేష్ఠ బ్రాహ్మణ ఆత్మలను చూస్తున్నారు. బ్రాహ్మణులు అనగా బ్రహ్మా ముఖవంశావళి. ప్రతి బ్రాహ్మణ ఆత్మ యొక్క భాగ్యమును చూసి బాప్ దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతి బ్రాహ్మణ ఆత్మకు జన్మతోనే స్వయం బ్రహ్మాబాబా ద్వారా మస్తకముపై స్మృతి తిలకము దిద్దబడుతుంది. స్వయం భగవంతుడు తిలకధారిగా చేస్తారు. దీనితో పాటు ప్రతి బ్రాహ్మణ ఆత్మకు పవిత్రత అన్న మహామంత్రము ద్వారా ప్రకాశ కిరీటాన్ని ధరింపచేయిస్తారు, అలాగే ప్రతి బ్రాహ్మణ ఆత్మనూ విశ్వ కళ్యాణకారీ ఆత్మగా తయారుచేసి బాధ్యతా కిరీటాన్ని ధరింపచేయిస్తారు, ఈ విధంగా రెండు కిరీటాలు ఉన్నాయి. అంతేకాక స్వయం భగవంతుడు తమ హృదయ సింహాసనాధికారులుగా చేస్తారు. కనుక జన్మించగానే తిలకధారులుగా, కిరీటధారులుగా మరియు సింహాసనాధికారులుగా అవుతారు. ఇటువంటి శ్రేష్ఠ భాగ్యము మొత్తము కల్పములో మరే ఇతర ఆత్మకూ ఉండదు. మరి బ్రాహ్మణులమైన మేము జన్మించగానే ఇటువంటి భాగ్యవంతులుగా అవుతాము అన్న ఇంతటి శ్రేష్ఠ భాగ్యము యొక్క స్మృతి మీకు ఉంటుందా? ప్రపంచములోనివారు బ్రాహ్మణులైన మీ గుర్తును శ్రీకృష్ణుని రూపంలో చూపించారు. కానీ తాను విశ్వ రాజకుమారుడు కనుక రాజ్యానికి గుర్తుగా తిలకాన్ని, కిరీటాన్ని, సింహాసనాన్ని ఇస్తారు. అయినాగానీ అతనికి చిన్నతనములోనైతే తిలకము, కిరీటము, సింహాసనము లభించవు, కానీ బ్రాహ్మణులైన మీకు తిలకము, కిరీటము మరియు సింహాసనము మూడూ ప్రాప్తిస్తాయి. పరమాత్మ తండ్రి ద్వారా ఈ మూడు ప్రాప్తులూ లభించడము అన్నది కేవలము బ్రాహ్మణుల భాగ్యములోనే ఉంది. కావున బాప్ దాదా చూస్తున్నారు - నా పిల్లల ప్రతి ఒక్కరి మస్తకముపై ఎంతటి పెద్ద భాగ్య సితార మెరుస్తూ ఉంది. ఇటువంటి భాగ్య సితార మీకు మీలో కనిపిస్తూ ఉందా? సదా మెరుస్తూ ఉన్నట్లు కనిపిస్తుందా లేక ఒక్కోసారి చాలా బాగా మెరుస్తుంది మరియు ఒక్కోసారి ఆ సితార మెరుపు తగ్గిపోతుందా? ఈ భాగ్య సితార విచిత్రమైన సితార. బాప్ దాదా పిల్లలైన మిమ్మల్ని అందరినీ ఎప్పుడు చూసినా లేక కలిసినా గానీ - పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకములో సితార మెరుస్తూ ఉండటాన్ని చూసి హర్షిస్తున్నారు. సితార మెరుస్తూ-మెరుస్తూ ఉండగా మెరుపు ఎందుకు మళ్ళీ తగ్గిపోతుంది? దానికి కారణము ఏమిటి అనేది మీ అందరికీ బాగా తెలుసు!

బాప్ దాదాకు పిల్లల చార్టును చూస్తే నవ్వు కూడా వస్తుంది. ఎప్పుడైనా, ఎవరినైనా - మీరు ఏ విధంగా తయారవ్వాలి అనుకుంటున్నారు? మీ లక్ష్యం ఏమిటి? అని అడిగితే, మెజారిటీ ఒకటే జవాబు ఇస్తారు - మేము నంబరువన్ గా అవ్వాలి, సూర్యవంశీయులుగా అవ్వాలి. చంద్రవంశీ రాజులైన సీతారాములుగా కూడా అవ్వాలని అనుకోరు. కానీ సూర్యవంశీ నంబరువన్ గా కావాలన్నది లక్ష్యమైనప్పుడు, మరి ఎటువంటి లక్ష్యమో ఆ విధమైన సదా సూర్యవంశీ లక్షణాలు కనిపించటము అవసరము. పిల్లల లక్ష్యము ఏమిటంటే - సూర్యవంశీయులుగా అవ్వాలి అనగా సదా విజయులుగా అవ్వాలి, నంబరువన్ సూర్యవంశీయుల గుర్తు సదా విజయీ. సూర్యుని కళలు ఎక్కువ తక్కువ అవ్వవు. సూర్యుడు ఉదయిస్తాడు మరియు అస్తమిస్తాడు, అంతేకానీ చంద్రవంశీయులలా కళలు తక్కువ అవ్వవు. కనుక సూర్యవంశీయుల గుర్తు - సదా ఏకరసము మరియు సదా విజయీ. చంద్రవంశీయులను క్షత్రియులు అని అంటారు, క్షత్రియ జీవితంలో ఒక్కోసారి ఓటమి ఉంటుంది, ఒక్కోసారి గెలుపు ఉంటుంది. ఒక్కోసారి సఫలతామూర్తులుగా ఉంటారు మరియు ఒక్కోసారి శ్రమించే మూర్తులుగా ఉంటారు. యుద్ధము చెయ్యటము అనగా శ్రమించటము. చంద్రవంశీయుల కళలు ఏకరసంగా ఉండవు, అందుకే లక్ష్యాన్ని మరియు లక్షణాలను సమానంగా చేసుకోండి. బాబా సమానంగా అవ్వాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నారు, పిల్లలు ప్రతి ఒక్కరూ బాబా సమానంగా అవ్వాలనే అంటారు. మరి బాబా సదా సహజ విజయీ స్వరూపులు. ఒకవేళ ఏకరస అవస్థ లేకపోతే నంబరువన్ గా అవుతారా లేక నంబరువారులోకి వస్తారా? ఒకటేమో నంబరువన్, ఇంకొకటి నంబరువారు. కనుక స్వయాన్ని ప్రశ్నించుకోండి - మేము నంబరువన్ గా ఉన్నామా లేక నంబరువారు లిస్టులో ఉన్నామా. నంబరువన్ అనగా బ్రహ్మాబాబాను ఫాలో చేయటము.

ఫాలో చెయ్యటంలో శ్రమ తక్కువగా ఉంటుంది అని బాప్ దాదా సహజ సాధనాన్ని తెలియజేస్తారు, బ్రహ్మా పాదము అనగా అడుగు, ప్రతి కార్యములో అడుగు రూపీ పాదానికి గుర్తు. కనుక పాదంపై పాదం వేసి నడవటము

సహజమవుతుంది. కొత్త దారిని వెతికే అవసరం లేదు, పాదంపై పాదం అనగా అడుగులో అడుగు వెయ్యటము. ఏ కార్యము చేసినా సరే, మనసా సంకల్పాలు చేసినా, మాటలు మాట్లాడినా, కర్మలలో సంబంధ-సంపర్కములోకి వచ్చినా, ప్రతి కర్మ చేసే కంటే ముందు ఇది ఆలోచించండి - బ్రాహ్మణ ఆత్మనైన నేను ఏ కర్మనైతే చేస్తున్నానో అది బ్రహ్మాబాబా సమానంగా ఉందా? బ్రహ్మాబాబా సంకల్పాలు ఏ విధంగా ఉండేవి? నా సంకల్పాలు కూడా అదే విధంగా ఉన్నాయా? ప్రతి మాటా బ్రహ్మాబాబా సమానంగా ఉందా? ఒకవేళ అలా లేకపోతే మరి చెయ్యకూడదు. ఆలోచించకూడదు, మాట్లాడకూడదు, చెయ్యకూడదు. బ్రహ్మాబాబా అడుగు ఒకటైతే పిల్లల అడుగు వేరేలా ఉండటమనేది జరగకూడదు. అలా ఉంటే బాబా సమానంగా అవ్వాలన్న లక్ష్యము ఏదైతే ఉందో, గమ్యము ఏదైతే ఉందో, అది ఎలా నెరవేరుతుంది? ఒకవేళ బ్రహ్మా యొక్క ప్రతి అడుగు సమానంగా అడుగులో అడుగు వేస్తూ ఫాలో చేస్తూ ఉన్నట్లయితే - ఒకటేమో స్వయాన్ని సదా సహజ పురుషార్థులుగా అనుభవం చేస్తారు మరియు సదా సంపూర్ణత అనే గమ్యాన్ని సమీపంగా అనుభవం చేస్తారు.

బ్రహ్మాబాబా సమానంగా అవ్వటము అనగా సంపూర్ణతా గమ్యమును చేరుకోవటము. బ్రహ్మాబాబా వతనములోకి పిల్లలైన మీ అందరినీ సంపూర్ణ అవ్యక్త ఫరిశ్తాలుగా అవ్వమని ఆహ్వానిస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క ఆహ్వాన పాట లేక మధుర ఆహ్వాన ధ్వని వినిపించటం లేదా? ''రండి పిల్లలూ, మధురమైన పిల్లలూ, త్వరత్వరగా రండి'' - ఈ పాట లేక మాట వినిపించటం లేదా? బ్రహ్మాబాబా పిలుపును వినండి, క్యాచ్ చేయండి. బ్రహ్మాబాబా ఏమంటున్నారంటే - పిల్లలు 99వ సంవత్సరం గురించి చాలా ఆలోచిస్తున్నారు - ఏమవుతుందో, ఇది అవుతుందా, అది అవుతుందా... ఇది అవుతుందా అవ్వదా... ఇది అవుతుందా! ఈ ఆలోచనలలో ఎక్కువ ఉంటారు. ఇలా అయితే అవ్వదు కదా! ఇలా అవుతుంది అని ఒకసారి ఆలోచిస్తే, అలా అవ్వదు అని మరోసారి ఆలోచిస్తారు. అవుతుందేమో, అవుతుందేమో అన్న ఈ పాటను పాడుతూ ఉంటారు కానీ తమ ఫరిశ్తాతనము గురించి, సంపన్న సంపూర్ణ స్థితిలో తీవ్రగతితో ముందుకు వెళ్ళాలన్న శ్రేష్ఠ సంకల్పాన్ని తక్కువగా చేస్తారు. అది అవుతుందా, ఏమవుతుందో... ఇలా అవుతుందా, అవ్వదా అనే పాటను ఎక్కువగా పాడుతారు. బాబా అంటారు - ఏమి జరిగినా కానీ మీ లక్ష్యము ఏమిటి? ఏదైతే జరుగుతుందో, దానిని చూడాలి మరియు వినాలి అన్న లక్ష్యము ఉందా లేక బ్రహ్మాబాబా సమానంగా ఫరిశ్తాగా అవ్వాలన్న లక్ష్యము ఉందా? దాని కోసం ఏర్పాట్లు చేసుకున్నారా? ప్రకృతి తన ఎటువంటి రంగు-రూపాలను చూపించినా కానీ మీరు ఫరిశ్తాలుగా అయ్యి, బాబా సమానంగా అవ్యక్త రూపధారులుగా అయ్యి ప్రకృతి యొక్క ప్రతి దృశ్యాన్నీ చూసేందుకు సిద్ధంగా ఉన్నారా? ప్రకృతి యొక్క అలజడి ప్రభావము నుండి ముక్తులై ఫరిశ్తాగా అయ్యారా? మీ స్థితిని తయారుచేసుకోవటంలో నిమగ్నమై ఉన్నారా లేక ఏమవుతుందో, ఏమవుతుందో అన్న ఈ ఆలోచనలలోనే మునిగి ఉన్నారా? ఏదైనా పరిస్థితి ఎదురుగా వస్తే ప్రకృతిపతులైన మీరు మీ ప్రకృతిపతి అనే సీట్ పై సెట్ అయి ఉంటారా లేక అప్ సెట్ అవుతారా? ఇలా అయిపోయింది ఏమిటి? ఇదైపోయింది... అదైపోయింది... అని ఈ దృశ్యాల సమాచారాలలోనే బిజీగా ఉంటారా లేక మీ సంపన్నతా స్థితిలో స్థితులై ఎటువంటి ప్రకృతి అలజడులనైనా ముందుకు వెళ్ళిపోతూ ఉన్న మేఘాలలా అనుభవం చేసుకుంటారా?

బ్రహ్మాబాబా పిల్లలను అడుగుతున్నారు - నా సమానంగా ఫరిశ్తాలుగా సదాకాలము కొరకు అయ్యారా? ఎందుకంటే పిల్లలైన మీరు వ్యక్తంలో ఉంటూ అవ్యక్తులుగా అవ్వాలి. మీరు ఏమంటారంటే - బాబా అయితే అవ్యక్తమైపోయారు, మమ్మల్ని కూడా అలా అవ్యక్తంగా తయారుచేయండి కదా! బ్రహ్మాబాబా ఏమంటున్నారంటే, ముందుగా మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి - విశ్వ కళ్యాణ బాధ్యతా కిరీటమేదైతే బాబా ధరింపజేసారో, ఆ కార్యాన్ని సంపన్నము చేసారా? విశ్వ కళ్యాణకారులు, విశ్వ కళ్యాణము సంపన్నమైందా? బ్రహ్మాబాబా ఎందుకు అవ్యక్తమయ్యారంటే - పిల్లలకు విశ్వ కళ్యాణ కార్యాన్ని అప్పజెప్పి, బంధనం నుండి ముక్తులుగా అయ్యి సేవా వేగాన్ని తీవ్రతరం చేయడానికి నిమిత్తులుగా అయ్యేది ఉంది, దీని ప్రత్యక్ష స్వరూపాన్ని నలువైపులా చూస్తున్నారు. ఈ దేశంలోనైనా, విదేశాలలోనైనా అవ్యక్త బ్రహ్మా ద్వారా సేవలలో తీవ్రగతి జరిగింది మరియు జరగనున్నది కూడా. సేవలలో తీవ్రగతికి నిమిత్త ఆధారంగా బ్రహ్మాబాబానే అవ్వవలసి ఉంది. కానీ రాజ్యాధికారిగా అయితే ఒక్క బ్రహ్మాబాబానే అవ్వరు, వారితోపాటు పిల్లలు కూడా రాజ్యాధికారాన్ని తీసుకోవాలి, అందుకే సాకారములో నిమిత్తులుగా సాకార రూపధారి పిల్లలైన మిమ్మల్ని తయారుచేసారు. కానీ అంతిమములో పిల్లలైన మీరు వ్యక్తములో ఉంటూ అవ్యక్త ఫరిశ్తాలుగా అయ్యి విశ్వ కళ్యాణ సేవల వేగాన్ని తీవ్రతరం చేసి సమాప్తి చెయ్యాలి, సంపన్నంగా అవ్వాలి మరియు తయారుచెయ్యాలి.

99వ సంవత్సరంలో సమాప్తి చెయ్యాలా అని బ్రహ్మాబాబా అడుగుతున్నారు. ఒక్కసారి చప్పట్లు కొట్టగానే ప్రకృతి సిద్ధంగా

నిలబడుతుంది. మరి మీరు ఫరిశ్తా సమానంగా డబుల్ లైట్ గా అయ్యారా? తక్కువలో తక్కువ 108 మంది ఇటువంటి సదా విజయులుగా అయ్యారా, సంకల్పాలు, మాటలు మరియు కర్మలలో అనగా సర్వుల సంబంధ-సంపర్కములోకి వచ్చినప్పుడు, ఎటువంటి వ్యర్థము లేక నెగెటివ్ లేకుండా పాస్ అయ్యారా? వ్యర్థము మరియు నెగెటివ్ - ఈ భారమే సదాకాలమునకు డబుల్ లైట్ ఫరిశ్తాగా అవ్వనివ్వదు. కనుక బ్రహ్మాబాబా అడుగుతున్నారు - ఈ భారము నుండి తేలికగా అయ్యి ఫరిశ్తాగా అయ్యారా? ఇక్కడ ''సదా'' అన్నది అండర్ లైన్ చేయాలి. తక్కువలో తక్కువ 108 మంది అయితే సదా ఫరిశ్తా జీవితాన్ని అనుభవము చెయ్యాలి, అప్పుడే బ్రహ్మాబాబా సమానము అని అంటారు. మరి బాబా అడుగుతున్నారు - చప్పట్లు కొట్టాలా? లేక 2000లో చప్పట్లు కొట్టాలా, 2001లో చప్పట్లు కొట్టాలా, ఎప్పుడు చప్పట్లు కొట్టమంటారు? ఏమి ఆలోచిస్తున్నారు? చప్పట్లు మ్రోగితే తయారైపోతారా, అలానా? ఏమి ఆలోచిస్తున్నారు? చప్పట్లు మ్రోగితే, ఆ సమయంలో తయారైపోతారా? ఏమవుతుంది? కొట్టమంటారా చప్పట్లు? చెప్పండి, సిద్ధంగా ఉన్నారా? పరీక్ష తీసుకోమంటారా? ఊరికే అలా ఒప్పుకుంటామా, పరీక్ష పెట్టమంటారా? టీచర్లు చెప్పండి - పరీక్ష పెట్టమంటారా? అన్నింటినీ వదలాల్సి ఉంటుంది. మధుబన్ వారు మధుబన్ వదలాల్సి ఉంటుంది, జ్ఞాన సరోవర్ వారు జ్ఞాన సరోవర్ ను, సెంటరులోని వారు సెంటరును, విదేశాలలోని వారు విదేశాలను, అన్నింటినీ వదలాల్సి ఉంటుంది. మరి ఎవర్రెడీగా ఉన్నారా? ఒకవేళ ఎవర్రెడీగా ఉన్నట్లయితే చేతులతో చప్పట్లు కొట్టండి. ఎవర్రెడీయేనా? పరీక్ష తీసుకోమంటారా? రేపు అనౌన్స్ మెంట్ చేయమంటారా? అక్కడికి వెళ్ళిన తర్వాత కూడా వదలకూడదు, అక్కడికి వెళ్ళి - కాస్త చక్కబెట్టుకుని వస్తాను, అలా కాదు. ఎక్కడ ఉంటే అక్కడే. అలా ఎవర్రెడీగా ఉండాలి. మీ ఆఫీసు ఉండదు, మంచం ఉండదు, గది కూడా ఉండదు, అలమారి కూడా ఉండదు. కొద్దిగా పని ఉంది కదా, రెండు రోజులలో చేసుకుని వచ్చేస్తాము అని అనకూడదు. అలా కాదు, ఆజ్ఞ అంటే ఆజ్ఞయే. ఆలోచించుకుని 'సరే' అని చెప్పండి. లేదంటే రేపు ఆజ్ఞ వస్తుంది - ఎక్కడికి వెళ్ళాలి, ఎక్కడికి వెళ్ళకూడదు అని. ఆజ్ఞాపించమంటారా, సిద్ధంగా ఉన్నారా? సరే, ఆజ్ఞాపించండి అని ధైర్యంగా అనటం లేదు. కాస్త ఒక రోజు టైమ్ లభిస్తే బాగుండు అని ఆలోచిస్తున్నారు. నేను లేకుండా ఇది జరగకూడదు, అది జరగకూడదు, అన్న ఇటువంటి వ్యర్థ సంకల్పాలు కూడా చెయ్యకండి. బ్రహ్మాబాబా ట్రాన్స్ఫర్ అయినప్పుడు - నేను లేకపోతే ఏమవుతుందో, నడుస్తుందా నడవదా అనేమైనా ఆలోచించారా? సరే, ఒక డైరెక్షన్ ను ఇస్తాను అని ఏమైనా డైరెక్షన్ ఇచ్చారా? తమ సంపన్న స్థితి ద్వారా డైరెక్షన్ ఇచ్చారు, కానీ నోటితో కాదు. అలా అంత సిద్ధంగా ఉన్నారా? ఆజ్ఞ లభించగానే వదిలేస్తే వదిలిపోతుంది. అలజడి సృష్టించమంటారా? ఇలా చెయ్యాలి అని చెప్పేస్తారు. ఆజ్ఞాపించడం జరుగుతుంది, అడిగి చెయ్యరు, తారీఖును ముందే ఫిక్స్ చెయ్యరు. రండి అని అకస్మాత్తుగా ఆజ్ఞాపిస్తారు, అంతే. ఇటువంటివారినే డబుల్ లైట్ ఫరిశ్తాలు అని అంటారు. ఆజ్ఞ రావటంతోనే వెళ్ళిపోతారు. మృత్యువు నుండి ఆజ్ఞ లభించినప్పుడు ఏమి ఆలోచిస్తారు - సెంటర్ ను చూడాలి, అలమారీని చూడాలి, జిజ్ఞాసువులను చూడాలి, ఏరియా చూడాలి... అని ఆలోచిస్తారా! ఈ రోజుల్లో 'నాది-నాది' అంటూ ఏరియా విషయంలో జంజాటము ఎక్కువైపోయింది, నా ఏరియా అని అంటారు! విశ్వ కళ్యాణకారులకు హద్దులోని ఏరియాలు ఏమైనా ఉంటాయా? వీటన్నింటినీ వదలాల్సి ఉంటుంది. ఇది కూడా దేహాభిమానము. దేహ భానము ఇంకా దీని కన్నా తేలికైనది, కానీ ఈ దేహము యొక్క అభిమానము చాలా సూక్ష్మమైనది. నాది-నాది అన్న దీనినే దేహ-అభిమానము అని అంటారు. ఎక్కడైతే నాది అనేది ఉంటుందో అక్కడ అభిమానము తప్పకుండా ఉంటుంది. అది తమ విశేషతల విషయములోనైనా కావచ్చు, నా విశేషత, నా గుణము, నా సేవ, ఈ నావి అనేవన్నీ - ప్రభు ప్రసాదాలు, ఇవి నావి కావు. ప్రసాదాన్ని నాదిగా భావించటమంటే, ఇది దేహ-అభిమానము. ఈ అభిమానాన్ని వదలటమే సంపన్నంగా అవ్వటము. అందుకే ఇలా వర్ణిస్తారు - ఫరిశ్తా అనగా దేహ-అభిమానము ఉండదు, దేహ భానము ఉండదు, రకరకాల నావి అన్న సంబంధాలు ఉండవు. ఫరిశ్తా అనగా ఈ హద్దు సంబంధాలు సమాప్తము. మరి ఇప్పుడు ఏ ఏర్పాట్లను చేసుకుంటారు? బ్రహ్మాబాబా పిలుపును అటెన్షన్ తో వినండి, వారు ఆహ్వానిస్తున్నారు. బాబా అంటున్నారు - సమాప్తి నగారాను మ్రోగించటమైతే చాలా సహజము, ఎప్పుడు కావాలంటే అప్పుడు మ్రోగించవచ్చు, కానీ తక్కువలో తక్కువ సత్యయుగం ఆది యొక్క 9 లక్షల మందైతే ఎవర్రెడీగా ఉండాలి కదా! కనీసం నంబరువారుగానైనా ఉండాలి, నంబరువన్ గా అయితే కొద్దిమందే ఉంటారు. తక్కువలో తక్కువ 108 మంది నంబరువన్ గా, 16 వేల మంది రెండవ నంబరుగా, 9 లక్షల మంది మూడవ నంబరుగా తయారవ్వాలి. కనీసం ఇంతమందైతే తయారవ్వాలి. రాజధాని అయితే తయారవ్వాలి కదా!

వర్తమాన సమయములో నెగటివ్ మరియు వ్యర్థ సంకల్పాల రూపీ మాయ స్వరూపము మెజారిటీలో ఉంది అన్నదానిని బాప్ దాదా ఇప్పుడు రిజల్టులో చూసారు. విశ్వ కళ్యాణకారీ స్థితి అనగా సదా అనంతమైన వృత్తి ఉండాలి, దృష్టి ఉండాలి మరియు అనంతమైన స్థితి ఉండాలి. వృత్తిలో కొంచెము కూడా ఏ ఆత్మ పట్ల నెగటివ్ లేక వ్యర్థ భావన ఉండకూడదు. నెగటివ్ విషయాన్ని పరివర్తన చెయ్యటము అనేది వేరే సంగతి. కానీ ఎవరైతే స్వయం నెగటివ్ వృత్తి

కలవారిగా ఉంటారో వారు ఇతరుల నెగటివ్ ను కూడా పాజిటివ్ లోకి మార్చలేరు, అందుకే ప్రతి ఒక్కరూ స్వయం యొక్క సూక్ష్మ చెకింగ్ ను చేసుకోవాలి - సర్వుల పట్ల వృత్తి, దృష్టి సదా అనంతమైనవిగా మరియు కళ్యాణకారిగా ఉన్నాయా? కొద్దిగా కూడా కళ్యాణ భావనకు బదులుగా హద్దు భావన, హద్దు సంకల్పాలు, మాటలు సూక్ష్మంగా కూడా లేవు కదా. సూక్ష్మంగా ఉన్నట్లయితే అందుకు గుర్తు సమయము వచ్చినప్పుడు లేక సమస్య వచ్చినప్పుడు ఆ సూక్ష్మము స్థూలములోకి వచ్చేస్తుంది. ఎప్పుడూ బాగానే ఉంటారు కానీ సమయము వచ్చినప్పుడు అది ఇమర్జ్ అయిపోతుంది. ఆ తర్వాత ఎలా ఆలోచిస్తారంటే - వీరు ఉన్నదే అలా, ఈ విషయమే అలాంటిది, ఈ వ్యక్తియే అలాంటివారు అని. వ్యక్తి అలాంటివారే, కానీ నా స్థితి శుభ భావన, అనంతమైన భావన కలిగినదిగా ఉందా, లేదా, మీ పొరపాటును చెక్ చేసుకోండి. అర్థమైందా!

విషయాలను చూడకండి, స్వయాన్ని చూసుకోండి. అంతే. 99వ సంవత్సరంలో లోలోపల ఇదే తపన పెట్టుకోండి - బ్రహ్మాబాబా అడుగు ఏదైతే ఉందో, బ్రహ్మాబాబా సమానంగా నా ప్రతి అడుగు అలా ఉండాలి. బ్రహ్మాబాబాపై అందరికీ ప్రేమ ఉంది కదా. మరి ప్రియమైనవారినే ఫాలో చేయటము జరుగుతుంది. బాబా సమానంగా అవ్వాల్సిందే. సరేనా! 99లో అందరూ తయారైపోతారా? ఒక సంవత్సరము సమయం ఉంది. ఇదైపోయింది, అదైపోయింది... అని ఆలోచించకండి. ఇవన్నీ జరిగేదే ఉంది. ఇవన్నీ జరిగేదే ఉంది అని ముందు నుండే తెలుసు, కానీ బాబా సమానంగా ఫరిశ్తాగా అవ్వాల్సిందే. అర్థమైందా. చెయ్యాలి కదా? చెయ్యగలరా? ఒక్క సంవత్సరంలో తయారవుతారా లేక అర సంవత్సరంలో తయారైపోతారా? మీరు సంపన్నంగా అయ్యేందుకై బ్రహ్మాబాబా కూడా ఆహ్వానిస్తున్నారు మరియు ప్రకృతి కూడా ఎదురుచూస్తూ ఉంది. 6 నెలలలో ఎవర్రెడీగా అవ్వండి. సరే, 6 నెలలలో కాకపోతే ఒక సంవత్సరంలో అయినా తయారవ్వండి. అలజడిలోకి రావద్దు, అచలంగా ఉండాలి. లక్ష్యాన్ని విడిచిపెట్టకండి. ఏది ఏమైనా సరే, బాబా సమానంగా అవ్వాల్సిందే. కొందరు బ్రాహ్మణులు కదిలింపజేసినా, బ్రాహ్మణులు విఘ్నరూపులై ఎదురుగా వచ్చినా కానీ మేము బాబా సమానంగా అవ్వాల్సిందే. ఈ సలహా ఇష్టమేనా? (బాప్ దాదా అందరిచేత చేతులు ఎత్తించారు మరియు అందరి వీడియో, ఫోటో తీయించారు) ఈ ఫోటో అందరికీ పంపిస్తాము. ఈ వీడియో నుండి అయితే ఎవరైనా మిస్ అవ్వచ్చు కానీ వతనం యొక్క వీడియో నుండి అయితే ఎవ్వరూ మిస్ అవ్వలేరు.

అచ్ఛా, బాబా అడుగుతున్నారు - ఒక్క క్షణములో అందరూ ఇప్పుడిప్పుడే విదేహులుగా అవ్వగలరా? మరి ఇప్పుడు ఒక్క క్షణములో విదేహీ స్థితిలో స్థితులైపోండి. (డ్రిల్) అచ్ఛా, ఇప్పుడు దేహములోకి రండి. ఇప్పుడు మరల విదేహులుగా అవ్వండి. ఇలా మొత్తము రోజులో మధ్యమధ్యలో ఒక్క క్షణకాలము లభించినా కానీ పదే-పదే ఈ అభ్యాసమును చేస్తుండండి. అచ్ఛా!

సర్వ శ్రేష్ఠ బ్రాహ్మణ ఆత్మలకు, సదా బ్రహ్మాబాబా అడుగులో అడుగు వేసి ఫాలో ఫాదర్ చేసే ఆజ్ఞాకారీ పిల్లలకు, సదా బ్రహ్మాబాబా సమానంగా ఫరిశ్తా స్థితిలో స్థితులై ఉండే సమీప ఆత్మలకు, సదా ప్రకృతిపతులుగా అయి ప్రకృతిలోని ప్రతి దృశ్యాన్నీ సాక్షిగా అయ్యి చూసే అచలమైన, స్థిరమైన ఆత్మలకు, సదా అనంతమైన వృత్తి మరియు దృష్టిలో ఉండే భాగ్యవంతులైన పిల్లలకు బాప్ దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే. దేశములోనైనా, విదేశములలోనైనా బయట ఎవరైతే వింటున్నారో ఆ పిల్లలకు కూడా విశేష ప్రియస్మృతులు.

వరదానము:- అవినాశీ ప్రాప్తుల స్మృతి ద్వారా తమ శ్రేష్ఠ భాగ్యపు సంతోషములో ఉండే ఇచ్ఛామాత్రం అవిద్యా భవ

ఎవరికైతే తండ్రే భాగ్యవిధాతనో, వారి భాగ్యము ఎలా ఉంటుంది! భాగ్యము అనేది మా జన్మ సిద్ధ అధికారము అని సదా ఈ సంతోషమే ఉండాలి. ''వాహ్ నా శ్రేష్ఠ భాగ్యము మరియు భాగ్యవిధాత అయిన తండ్రి!'' ఈ పాటనే పాడుకుంటూ సంతోషములో ఎగురుతూ ఉండండి. ఎటువంటి అవినాశీ ఖజానా లభించిందంటే, అది అనేక జన్మలు తోడుగా ఉంటుంది, దానిని ఎవ్వరూ లాక్కోలేరు, దోచుకోలేరు. ఇది ఎటువంటి కోరికా లేని ఎంతటి గొప్ప భాగ్యము. మనస్సు యొక్క సంతోషము లభించిందంటే సర్వ ప్రాప్తులు లభించినట్లే. అప్రాప్తి అన్న వస్తువేదీ లేనే లేదు, అందుకే ఇచ్ఛామాత్రం అవిద్యగా (కోరిక అంటే ఏమిటో తెలియనివారు) అయ్యారు.

స్లోగన్:- వికర్మలను చేసే సమయము గడిచిపోయింది, ఇప్పుడు వ్యర్థ సంకల్పాలు, మాటలు కూడా చాలా మోసం చేస్తాయి.

సూచన:- ఈ రోజు నెలలోని మూడవ ఆదివారము, అంతర్జాతీయ యోగ దివసము, బ్రహ్మావత్సలందరూ సంగఠిత రూపములో సా.6.30-7.30 గం. వరకు విశేషముగా తమ నిరాకారీ స్వరూపములో స్థితులై, పరంధామ ఇంటి యొక్క అపారమైన శాంతిని, ప్రేమను మరియు పవిత్రతను అనుభవం చేయండి. మనస్సు-బుద్ధిని ఏకాగ్రము చేసి బీజరూప స్థితిని అనుభవం చేయండి.